ఆకాశమే హద్దుగా ఆడేద్దాం..

- వైఎస్సార్ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల
- జూన్ 2వ తేదీ తుది గడువు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కడప జిల్లాలో క్రీడా పాఠశాల నిర్వహిస్తోంది. 4 నుంచి 6వ తరగతి వరకు ప్రవేశాలు కల్పించి ఎంపికైన వారికి విద్య, వసతి, క్రీడా శిక్షణ ఉచితంగా అందిస్తారు. విద్యార్థుల ఎంపిక విధానంపై 'సాక్షి' కథనం.

పాఠశాల ప్రారంభం ఇలా

విద్యార్థులకు క్రీడా శిక్షణ ఇచ్చే ఏకైక పాఠశాల డాక్టర్ వైఎస్సార్ క్రీడా పాఠశాల. 2008లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి దీనిని ప్రారంభమైంది. రాష్ట్ర విభజన అనంతరం బాలురు, బాలికలకు ప్రత్యేకంగా జాతీయ స్థాయి వసతులతో పాఠశాలను అభివృద్ధి చేశారు.

4, 5, 6 తరగతుల వారు అర్హులు

రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వైఎస్సార్ కడప జిల్లా పుట్లంపల్లిలో ఈ పాఠశాల నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో ప్రవేశాలకు 4, 5, 6 తరగతులవారు, వయసు 8 నుంచి పది మధ్య ఉన్న వారు అర్హులు. బాలురు, బాలికలకు 20 సీట్ల చొప్పున 40 కేటాయిస్తారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ చూపినవారికి ఈ సీట్లు కేటాయిస్తారు.

క్రీడాంశాలు ఇవీ..

ఈ పాఠశాలలో ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, హాకీ, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, తైక్వాండో, వెయిట్‌లిఫ్టింగ్, వాలీబాల్ అంశాల్లో శిక్షణ ఇస్తారు.

ఎంపిక విధానం: ఆన్‌త్రోపో మెట్రిక్ పరీక్షల్లో ఎత్తు, బరువు చూసి ఎంపిక చేస్తారు. మోటార్ క్వాలిటీ పరీక్షల్లో 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 60 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ, కేజీ మెడిసిన్ బాల్, 800 మీటర్ల పరుగు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో 21 మార్కులకు, రాష్ట్ర స్థాయిలో 27 మార్కులకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు.

డాక్టర్ వైఎస్సార్ క్రీడా పాఠశాల

సమర్పించాల్సిన పత్రాలు

పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, స్టడీ సర్టిఫికెట్, ఆదాయ సర్టిఫికెట్, కుల సర్టిఫికెట్, 5 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, రూ.20 స్టాంప్‌పై అఫిడవిట్ సమర్పించాలి. వైద్య పరీక్షల అనంతరం రాష్ట్ర సిలబస్‌లో ఇంగ్లిష్ మీడియంలో బోధన అందిస్తారు.

శిక్షకులు: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో డిప్లమో, ఆరు వారాల కోర్సు చేసినవారు ఆయా క్రీడల్లో శిక్షణ ఇస్తారు.

శిక్షణా సమయాలు: ఉదయం 6 గంటలకు అసెంబ్లీ, అనంతరం 8.45 వరకు, సాయంత్రం 4 నుంచి 6.45 వరకు శిక్షణ ఉంటుంది.

క్రీడా పాఠశాల చక్కని అవకాశం

వైఎస్సార్ కడప జిల్లాలోని డాక్టర్ వైఎస్సార్ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 2లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. క్రీడల్లో రాణించాలనుకునే వారికి ఇది మంచి అవకాశం. షెడ్యూలు రాగానే జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తాం.

– వి.సతీష్ కుమార్, డీఎస్‌డీఓ, కాకినాడ

రయ్ రయ్ రారా..

- ఉత్సాహంగా రోలర్ స్కేటింగ్
- ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ
- వేసవి శిక్షణకు 300 మంది హాజరు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): కాకినాడలోని వైఎస్సార్ మున్సిపల్ స్కేటింగ్ రింక్‌లో వేసవి శిక్షణ తరగతులు ఉత్సాహంగా జరుగుతున్నారు. ఇక్కడ నాలుగేళ్ల నుంచి 18 ఏళ్లలోపు బాల బాలికలకు రోలర్ స్కేటింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. వేసవి నేపథ్యంలో ఉదయం 6 నుంచి 9 వరకూ, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. రోలర్ స్కేటింగ్‌లో ఫ్రీ స్టైల్, ఇన్‌లైన్ ఫ్రీ స్టైల్, స్కేట్ బోర్డు, స్కూటర్, డౌన్‌హిల్, ఆల్‌పేన్, స్పీడ్‌లో క్వాడ్, ఇన్‌లైన్, ఆర్టిస్టిక్ విభాగంలో కోచ్‌లు సత్య, చంటి, ఈశ్వర్‌లు శిక్షణ అందిస్తున్నారు. సుమారు 300 మంది చిన్నారులు ఈ వేసవి శిక్షణలో చేరి ఓనమాలు నేర్చుకుంటున్నారు. స్కేటింగ్‌తో పాటు ఫిట్‌నెస్‌లో తర్ఫీదు ఇస్తున్నారు. రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ పర్యవేక్షణలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన స్కేటింగ్ రింక్‌లో ఈ శిక్షణ జరుగుతుండడంతో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను స్కేటింగ్‌లో చేర్పించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. వైఎస్సార్ స్కేటింగ్‌లో రింక్‌లో శిక్షణ పొందిన ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాయ స్థాయిలో రాణించారు. ఈ నెల 30 వరకూ ఈ వేసవి శిక్షణ తరగతులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

కాకినాడలోని వైఎస్సార్ స్కేటింగ్ రింక్‌లో ఓనమాలు నేర్చుకుంటున్న చిన్నారులు

అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాం

కాకినాడలోని వైఎస్సార్ మున్సిపల్ స్కేటింగ్ రింక్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాం. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించారు. ప్రతి ఏడాది స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలు ఇదే రింక్‌లో జరుగుతున్నాయి. స్కేటింగ్‌లో రాణించే వారికి భవిష్యత్తులో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఉన్నాయి.

–రాజ్‌గోపాల్, స్కేటింగ్ సంఘ అధ్యక్షుడు

అనుభవజ్ఞులైన కోచ్‌లతో శిక్షణ

రోలర్ స్కేటింగ్‌లో ఈ ఏడాది నుంచి ఆర్టిస్టిక్, స్కేట్ బోర్డు, స్కూటర్, డౌన్ హిల్‌లో శిక్షణను ప్రారంభించాం. క్రీడాకారులు ఉత్సాహంగా ఈ విభాగాల్లో శిక్షణకు హాజరవుతున్నారు. కాకినాడ నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో అనుభవజ్ఞులైన కోచ్‌లతో శిక్షణ ఇస్తున్నాం.

–సత్య, అంతర్జాతీయ స్కేటింగ్ కోచ్

VicenteFerrer
RURAL DEVELOPMENT TRUST
Rural Development Trust, Bangalore Road, Ananthapuramu - 515001. (A.P)
Mobile No. 98666 67337
Lr. No. Horticulture / Forestry Plants - CPD:06/2026-27, Dt. 22-05-2026
NOTICE FOR EXPRESSION OF INTEREST
Sealed / Mail quotations are invited by **RDT** from **reputed nurseries** to supply good quality of **Horticulture & Forestry Plants.**
All details and Terms & Conditions can be obtained from **Central Procurement Dept.,** on any working day between 10.00 AM to 5.00 PM.
Last date for submission of quotations is on or before **27-05-2026** by 5.00 PM
Mail quotations should be sent to **rdtprocurement@rdt.co.in** or hard copy quotations should drop in the box next to security main gate, Rural Development Trust, Ananthapuram.
NOTE :
1) Hard copy quotations are to be sent to **The Director Procurement**
2) The envelope should contain **"QUOTATION FOR _____"**
In capital letters to denote certain item category.
Sd/- Chairman-RDT

రైతన్న కష్టం బుగ్గిపాలు

రూ.3 లక్షలు ఆస్తి నష్టం

అంబాజీపేట: స్థానిక కె.పెదపూడి మేనకేశ్వర స్వామి ఆలయ సమీపంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ధాన్యం బస్తాలు, వరిగడ్డి కాలి బూడిదయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కస్తూరి నారాయణమూర్తి 17 ఎకరాలను కౌలుకు సాగుచేసి పండించిన 70 ధాన్యం బస్తాలు, 1035 గడ్డి మోపులను తన ఇంటి ఆవరణలో భద్రపరచుకున్నాడు. అక్కడికి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రెండుసార్లు పేలి నిప్పు రవ్వలు రేగి ధాన్యం బస్తాలపై పడడంతో వాటిని తొలగించి మంటలను ఆర్పారు. మరోసారి మంటలు చెలరేగి అక్కడి బస్తాలు, గడ్డిమోపులపై పడడంతో అవన్నీ కాలి బూడిదయ్యాయి. స్థానికులు వాటిని తొలగించేందుకు ప్రయత్నిస్తుండగా, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు వచ్చి మంటలను అదుపు చేశారు. నష్టం విలువ రూ.3 లక్షలు ఉంటుదని బాధితుడు నారాయణమూర్తి తెలిపారు.

కె.పెదపూడిలో దగ్ధమవుతున్న ధాన్యం, వరి గడ్డి

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	20,000 – 22,500
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,500 – 12,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	25,000
గటగట (వెయ్యి)	22,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	24,000
గటగట (వెయ్యి)	21,000
నీటికాయ	
పాత (ముక్కుడు)కాయ (వెయ్యి)	15,000 – 16,000
కొత్త (పచ్చి)కాయ (వెయ్యి)	15,000 – 16,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	5,000
కిలో	350

పాము కాటుకు బాలుడి మృతి

దుర్గారావు (ఫైల్)

ముమ్మిడివరం: నగర పంచాయతీ గురుకుల పాఠశాల పక్కన ఉన్న కొత్తకాలనీలో ఓ బాలుడు పాము కాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆ కాలనీకి చెందిన రేడాడి దుర్గారావును (12) గురువారం రాత్రి పాముకాటు వేయడంతో అతడిని హుటాహుటిన కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ దొంగకు ఏడాది జైలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి సి.జానకి శుక్రవారం తీర్పు నిచ్చారు. వివరాల్లోకి వెళ్తే గిట్ట చిరంజీవిరాజు 2023 మే 12న ఉదయం 5 గంటల సమయంలో వీఎల్ పురం నుంచి రోడ్డు కం రైల్వే బ్రిడ్జి వైపు వాకింగ్‌కు వెళ్తున్నాడు. కోటిపల్లి బస్టాండ్ వద్దకు చేరుకునే సరికి వెనుక నుంచి ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వచ్చి అతని చేతిలోని ఫోన్‌ను లాక్కుని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ జోషి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ శిక్ష విధించారు. ఈ ఘటనలో మరో నిందితుడికి జరిమానా విధించారు.

ఏఐసీఎఫ్ ఆర్బిటర్ పరీక్షల్లో సంతోషశాస్త్రి ఉత్తీర్ణత

ఎస్ఎన్‌పీ ప్రతినిధితో సంతోషశాస్త్రి

అమలాపురం టౌన్: అమలాపురం ప్రాంతానికి చెందిన కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) శాస్త్రవేత్త కర్రా సంతోష్ శాస్త్రి ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) సీనియర్ నేషనల్ ఆర్బిటర్ (ఎస్ఎన్‌పీ) సెమినార్ – 2026 పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యారు. ఏఐసీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో అర్హత సాధించిన సంతోష్ శాస్త్రి జాతీయ స్థాయి చెస్ టోర్నమెంట్‌ల్లో ఆర్బిటర్ (జడ్జి)గా సేవలించే దిశగా ముందడుగు వేసినట్లయింది. అమలాపురం రూరల్ మండలం పేరూరు శివారు విశ్వేశ్వర అగ్రహారానికి చెందిన సంతోష్‌శాస్త్రి ఏఐసీఎఫ్ ఆర్బిటర్స్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ సెమినార్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న అభ్యర్థులకు చెస్ నియమాలు, టోర్నమెంట్స్ నిబంధనలు, పెయిరింగ్ విధానాలు, ఆర్బిటర్ నైతిక ప్రమాణాల తదితర అంశాలపై శిక్షణ పొందారు. త్వరలో అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్‌గా ఎదగాలనే లక్ష్యంతో ఆ రంగంలో మరింత కృషి చేస్తానని సంతోష్‌శాస్త్రి చెప్పారు.

జెడ్పీలో పలువురికి ఉద్యోగోన్నతులు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు, ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు కల్పిస్తూ జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలనాధికారులుగా, ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించామని వివరించారు. అలాగే, జెడ్పీ యాజమాన్యంలో పని చేస్తూ అకాల మరణం చెందిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామక పత్రాలను కూడా ఆయన అందజేశారు. ఉద్యోగోన్నతి పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జిల్లా పరిషత్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వృషభ వీరంగం

ఏ విషయంలో తేడా వచ్చిందో ఏమో.. సయ్యంటే సైయ్యంటూ ఢీకొన్నాయి వృషభరాజాలు. సహజంగానే బలిష్టంగా ఉండే ఆ ఎద్దులు నడిరోడ్డుపై అలా వీరంగం సృష్టిస్తుంటే చుట్టుపక్కల వారు.. వాహన చోదకులు.. పాదచారులు ఒకింత భీతిల్లారు. ఏ మాత్రంఅదుపుతప్పి అవి తమ మీద పడినా అంతే సంగతులు. ఓ అరగంట తరవాత అవే అలసిపోయి తలోదారీ వెళ్లాక కానీ వారి ఆందోళన తీరలేదు. అంబాజీపేట నాలుగు రోడ్ల జంక్షన్‌లో శుక్రవారం ఉదయం ఈ వీరంగం స్థానికులకు గగుర్పొడిచేలా సాగింది. - అంబాజీపేట

26 నుంచి 'గురుకులాల్లో' కౌన్సెలింగ్

రాజమహేంద్రవరం రూరల్: ఏపీ బీఆర్‌ఏజీసెట్–2026లో అర్హత సాధించి సీట్లు పొందని విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సమన్వయకర్త జి.రాజకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి ప్రవేశాల కోసం బాలికలకు ఈనెల 26న కాకినాడ పి.వెంకటాపురంలోని గురుకుల పాఠశాలలో, 27న లక్ష్మీ నరసాపురంలోని గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం బాలికలకు 29వ తేదీన కాకినాడ పి.వెంకటాపురం గురుకుల పాఠశాలలో, బాలురకు 30వ తేదీన ఉదయం లక్ష్మీ నరసాపురంలోని గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. విద్యార్థులు ఏపీ బీఆర్‌ఏజీసెట్ అప్లికేషన్, హాల్ టికెట్, అలాట్‌మెంట్ కాపీ, మార్కుల మెమో, ర్యాంకు కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం తదితర పత్రాలు తీసుకురావాలని కోరారు. ప్రవేశ పరీక్ష రాసిన వారు సీటు వచ్చి వేరొక స్కూల్ కోరుకుని స్లైడింగ్/ట్రాన్స్‌ఫర్ పెట్టుకున్న విద్యార్థులు కూడా హాజరుకావాలన్నారు. వివరాలకు పి.వెంకటాపురం ప్రిన్సిపాల్ సీహెచ్ఎంజీ ప్రమీలను 94401 16298, లక్ష్మీనరసాపురం ప్రిన్సిపాల్ కె.రామును 95157 57614 నంబర్లలో సంప్రదించాలని రాజకుమారి కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్
Services
BUSINESS OFFER

■ స్థిరాస్తులపై అన్ని తరగతుల వారికి మార్టిగేజ్ లోన్స్, స్థిరాస్తి లోన్ ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ప్రత్యేకంగా Govt. Emp. రిటైర్డ్ పెన్సనర్స్‌కు పర్సనల్ లోన్స్. నో సిబిల్, No IT. ఆయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ఫోన్ : 93969 99669 [V- 15483]
Wanted
■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పని చేయుటకు మేనేజర్స్ కావలెను. M/F, Age :40+, హౌస్ వైవ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ : 94907 45099 [R-8179]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను / పేషెంట్లను చూసుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం, జీ: 18K-20K. Ph : 9640400073, 9160900024. [SCA26012857]
■ గైనకాలజిస్ట్ డాక్టర్: నిజామాబాద్ (T.G.) ప్రముఖ ఆసుపత్రిలో పనిచేయుటకు గైనకాలజిస్ట్ కావలెను. డా॥ మోహన్: 9676406544, భోజన్న: 9848066832. [SCA26012810]
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010
గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇండియన్ బ్యాంక్ | అమలాపురం బ్రాంచ్
ఇండియన్ బ్యాంక్ ఇలాహాబాద్ ALLAHABAD
డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా
అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)
స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలంగా ఋణగ్రహీత / హామీదారులకు మరియు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖా చేయబడిన దిగువ షెడ్యూలు నందు పేర్కొనబడిన చరాస్తులను, ఇండియన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్ అధీకృత అధికారి గారు భౌతికంగా స్వాధీనం చేసికొని యున్నారు మరియు సదరు ఆస్తులను ఋణగ్రహీత: 1. యాళ్ళ శ్రీనివాసరావు, తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 6-110/2, బట్టుపాలెం, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, పిన్ కోడ్ : 533222, 2. యాళ్ళ లక్ష్మి సూర్య కమల, భర్త : యాళ్ళ శ్రీనివాసరావు, డి.నెం. 6-110/2, బట్టుపాలెం, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, పిన్ కోడ్ : 533222, వారు వరుసగా సెక్యూర్డ్ క్రెడిటార్, ఇండియన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్ వారికి, ఋణ బకాయి తేది.21-05-2026 నాటికి రూ.29,76,747.87 పై. (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల నలభై ఏడు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఏదైనా ఇతర ఛార్జీలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఉన్నది అలానే" మరియు "ఏది వుంటే అది" అను పద్ధతిన తేది.29-06-2026న ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకం నిర్వహించబడునని పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు, ప్రజానీకానికి తెలియజేయడమైనది.
ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకం జరుపుటకు నిర్ణయించిన ఆస్తి యొక్క స్పష్టమైన వివరములు దిగువ వివరించబడనవి.
స్థిరాస్తి వివరములు
కాకినాడ జిల్లా, తాళ్ళరేవు, తాళ్ళరేవు సబ్ రిజిష్ట్రార్, తాళ్ళరేవు మండలం మరియు రూరల్ ఏరియా, పోలేకుర్రు రెవెన్యూ ఏరియా, ఆర్.యస్. నెం. 342-3సి, యన్‌హెచ్-216 లోని 501.42 చ.గ.లు లేదా ఎ.0.10.36 సెంట్లు బిన్నీర్లం గల ఖాళీ స్థలము యాళ్ళ శ్రీనివాసరావు గారికి చెందినది. కొలతలు మరియు హద్దులు : తూర్పు : పుంత, దక్షిణం : దండిమేను సూర్య ప్రభావతి గారి భూమి, పడమర : బఐపాస్ రోడ్డు, ఉత్తరం : కట్టా మార్కండేయులు గారి భూమి. పైన పేర్కొన్న సరిహద్దులలో 501.42 చదరపు గజాల ఖాళీ స్థలం సాధారణ మార్గాలు, ఈజ్‌మెంట్ హక్కులు మొదలైన వాటితో సహా కలదు.
ముందుస్తు అప్పులు : లేవు
రిజర్వు ధర (అక్షరాలలో మరియు అంకెలలో) : రూ.54,00,000/- (అక్షరాల యాభై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు సొమ్ము (అక్షరాలలో మరియు అంకెలలో) : రూ.5,40,000/- (అక్షరాల ఐదు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)
కనీస బిడ్ పెంపుదల (అక్షరాలలో మరియు అంకెలలో) : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం : తేది.29-06-2026, ఉదయం గం.10.00 నుండి సా॥ 6.00 గం॥లకు.
ఆస్తి ఐడి నెం. : IDIB006505869780
వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd., వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇయ్యడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు PSB Alliance Pvt. Ltd., హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220 మరియు సర్వీస్ ప్రొవైడర్స్ వద్ద లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. PSB Alliance Pvt. Ltd., తో రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం మరియు EMD స్టేటస్ కోసం https://www.baanknet.com_ ను సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://www.baanknet.com ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్. 18001025026 మరియు 011-41106131 ను సంప్రదించండి. https://www.baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.
సంప్రదించవలసిన వ్యక్తులు : 1. అధీకృత అధికారి, డి.హరీష్ గౌడ్, మొబైల్ నెం.89195 69330, 2. బ్రాంచ్ మేనేజర్, కె.కృష్ణ కిషోర్, మొబైల్ నెం.96428 35386
తేది : 21-05-2026, ప్రదేశం : అమలాపురం సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ | అమలాపురం బ్రాంచ్
ఇండియన్ బ్యాంక్ ఇలాహాబాద్ ALLAHABAD
డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా
అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)
స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలంగా ఋణగ్రహీత / హామీదారులకు మరియు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖా చేయబడిన దిగువ షెడ్యూలు నందు పేర్కొనబడిన చరాస్తులను, ఇండియన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్ అధీకృత అధికారి గారు భౌతికంగా స్వాధీనం చేసికొని యున్నారు మరియు సదరు ఆస్తులను ఋణగ్రహీత: శ్రీమతి గోసగాని నాగవేణి, డి.నెం.2-38, కొత్త కాలనీ, గుడాల గ్రామం, అల్లవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533218. హామీదారు: శ్రీ గోసగాని రాజేష్, డి.నెం.2-38, కొత్త కాలనీ, గుడాల గ్రామం, అల్లవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533218. హామీదారు: శ్రీ గోసగాని ముఖేష్ బాబు, డి.నెం.2-38, కొత్త కాలనీ, గుడాల గ్రామం, అల్లవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533218. హామీదారు & తనఖాదారు: శ్రీమతి తాడి సుమలత, భర్త : శ్రీ తాడి నాగరాజు, డి.నెం.4-255, తూర్పుపాలెం, మల్లిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా వారు వరుసగా సెక్యూర్డ్ క్రెడిటార్, ఇండియన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్ వారికి, ఋణ బకాయి తేది.21-05-2026 నాటికి రూ.19,00,194/- (అక్షరాల పంతొమ్మిది లక్షల నూట తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తద